# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.03.11.2018.**

## కల్తీ నెయ్యి తయారీ కేంద్రంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి ఇద్దరు నిందితుల అరెస్ట్

**నిందితుల వద్దనుండి రూ.15 లక్షల విలువ గల 4-తయారీ యంత్రాలు, 2-ప్యాకింగ్ యంగ్రాలు, గ్యాస్‌పోయ్య, సిలిండర్ మరియు 2000 లీటర్ల కల్తీ ఆవు నెయ్యి, పామాయిల్, డాల్డా డబ్బాలు స్వాధీనం**

నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో జరుగుతున్న వివిధ రకాల చట్టవ్యతిరేక కార్యకలాపాలపై వచ్చిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్సు పోలీసువారు విజయవాడ నగరంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలలో గొల్లపాలెంగట్టు, గుడ్డెల పాపయ్య వీధిలోని శ్రీ విజయలక్ష్మీ ఆయిల్ ట్రేడర్స్ పేరుతో ఉన్నటువంటి ఒక ఇంటిపై ది.03.11.2018న దాడులు జరపగా సదరు ఇంటిలో వివిద రకాల బ్రాండ్‌ల పేర్లతో డాల్డా, పామాయిల్ మరియు కెమికల్ రంగును కలిపి కల్తీ ఆవు నెయ్యి తయారు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను టాస్క్‌ఫోర్సు ఏ.సి.పి శ్రీ జి.రాజీవ్ కుమార్ మరియు వారి సిబ్బందితో దాడి చేసి వారి వద్ద నుండి సుమారు **రూ.15 లక్షల విలువ గల 4-తయారీ యంత్రాలు, 2-ప్యాకింగ్ యంత్రాలు, గ్యాస్‌పోయ్య, సిలిండర్ మరియు సుమారు 2000 లీటర్ల కల్తీ ఆవు నెయ్యి, పామాయిల్, డాల్డా డబ్బాలు స్వాధీనం** చేసుకోవడం జరిగింది.

వివరాలలోకి వెళ్ళితే...టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలలో గొల్లపాలెంగట్టు బెజ్జాలమేడ వీధికి చెందిన అమర సత్యన్నారాయణ(45), తన బావమరిది అయిన హిమాలయ హోటల్ ప్రాంతానికి చెందిన సుగ్గు సుధీర్(38)అను వారు గొల్లపాలెంగట్టు, గుడ్డెల పాపయ్య వీధిలోని ఒక ఇంటి క్రింది పోర్షన్ అద్దెకు తీసుకుని శ్రీ విజయలక్ష్మీ ఆయిల్ ట్రేడర్స్ పేరుతో కల్తీ ఆవు నెయ్యి తయారు చేస్తున్నారు. దీనిని తయారు చేయుటకు యంత్రసామాగ్రిని మరియు తయారీకి సంబందిచి డాల్డా, పామాయిల్ మరియు కెమికల్ రంగును కలిపి, కల్తీ ఆవు నెయ్యిని తయారు చేసి దానిని రకరకాల బ్రాండ్‌ల పేరుతో ముద్రించిన ప్యాకెట్‌లలో ప్యాక్ చేసి ఈ కల్తీ నెయ్యిని గత కొంత కాలంగా మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. ఈ నెయ్యిని కొనుగోలు చేసిన ప్రజలు అది వాడి అనారోగ్యం పాలవ్వడమే కాకుండా వారి యొక్క మనోబావాలను దెబ్బ తీసేవిధంగా ఈ కల్తీ నెయ్యిని తయారు చేస్తున్నారు. ఈ శ్రీ విజయలక్ష్మీ ఆయిల్ ట్రేడర్స్ అను పేరుతో కల్తీ నెయ్యి వ్యాపారాన్ని ఎటువంటి లైసెన్స్ లేకుండా దీనిని నిర్వహిస్తూ ప్రభుత్వమునకు ఎటువంటి జి.ఎస్.టి చెల్లించకుండా, ఈ కల్తీ నెయ్యిని ప్యాకెట్‌లపై ఎటువంటి ట్రేడ్ మార్కె లేకుండా చట్టవ్యతిరేకంగా, కల్తీ నెయ్యిని తయారు చేసి అధిక లాభాలు పోందుతూ ప్రజలను మోసం చేస్తున్నారు.

పై ఇద్దరు నిందితులు విజయవాడ నగరంలోని అక్రమ మార్గంలో డబ్బులను సంపాదించాలనే ఉద్దేశ్యంతో పామాయిల్, డాల్డా మరియు కెమికల్ రంగును కలిపి ఈ కల్తీ నెయ్యిని తయారు చేస్తున్నారు. స్వచ్ఛమైన ఆవు నెయ్యి వాడాలనే వారు వీరు తయారు చేసి అమ్ముతున్న కల్తీ నెయ్యి కొనుగోలు చేసి దానిని వాడుట వలన వారు అనారోగ్యం పాలవుతున్నారు. వీరు అక్రమ సంపాదన కోసం ప్రజలను మోసం చేస్తున్నారు. ఈ కల్తీ నెయ్యిని తయారు చేస్తున్న ఇద్దరిని మరియు స్వాధీనం చేసుకున్న వాటిని టాస్క్‌ఫోర్సు పోలీసు వారు టూటౌన్ పోలీస్‌స్టేష్‌లో అప్పగించడం జరిగింది.

విజయవాడ నగరంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు గురించి ఎవరికైనా సమాచారం ఉన్న ఎడలా పోలీస్ కంట్రోల్ రూం :2579999, 2576956 గాని, డయల్ 100కు గాని, 4వ లయన్ యాప్ ద్వారా గాని, విజయవాడ సిటీ పోలీస్ వాట్సప్ నంబరు 7328909090, నేరవ నేర నియంత్రణ అవగాహన రథం సమాచారం అందిస్తే నిందితులను ఉపేక్షించకుండా ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడిన ఎడలా వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదని ఈ సందర్భంగా విజయవాడ పోలీస్ కమీషనర్ తెలియజేశారు.

-- xx --